క్లుప్తంగా

జీవనోపాధుల సర్వే వేగవంతం


మాట్లాడుతున్న రాధమ్మ

నెల్లూరు(బారకాసు): వెంకటేశ్వరపురంలోని టిడ్కో సముదాయంలో జీవనోపాధుల సర్వేను వేగవంతం చేయాలని మెప్మా పీడీ రాధమ్మ ఆదేశించారు. టిడ్కో గృహ సముదాయాల్లోని ప్రజలతో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇక్కడి మహిళలు పొదుపు సంఘాల్లో లేకపోతే వారిని చేర్పించాలని సూచించారు. ఇంటింటి సర్వేను ఆర్పీలు నిర్వహించి అన్ని విషయాలపై సంపూర్ణ నివేదికలను రూపొందించాలని కోరారు. టీఈ ఐబీ అంకయ్య, ఎల్‌హెచ్ సుధాకర్, బీఎల్ హర్షిత, సీఎంఎం కవిత, సీఓ భవాని, ప్రతాప్, కొండయ్య, అరుణ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

రమణయ్య మృతి తీరని లోటు


నివాళులర్పిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు(అర్బన్): గ్రామీణ వైద్యుడు, రెడ్‌క్రాస్ ఏఆర్వీ క్లినిక్ కన్వీనర్ రమణయ్య మృతి బాధాకరమని, ఆయన లేనిలోటు తీర్చలేనిదని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. రమణయ్య నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రెడ్‌క్రాస్ కోశాధికారి సురేష్ కుమార్‌జైన్, ఎమ్సీ మెంబర్ మలిరెడ్డి కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➡ వెంకటరమణయ్య మృతి బాధాకరమని పీఎంపీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ పేర్కొన్నారు. వెంకటరమణయ్య భౌతికకాయానికి నగరంలోని ఆయన నివాసంలో పలువురు గ్రామీణ వైద్య సంఘాల నేతలు నివాళులర్పించారు. ఆర్‌ఎంపీ డబ్ల్యూఏ అధ్యక్షుడు కోలా రవీంద్రబాబు, టీఎస్సీపీ అధ్యక్షుడు రసూల్, పీఎంపీ నేతలు ప్రసాద్, దేవరకొండ శ్రీనివాసులు, రామదాసు, రమాదేవి, అమీర్‌బాషా, రాఘవులు, వెంకటసుబ్బయ్య, శేషయ్య పాల్గొన్నారు.

రాజమన్నార్‌గా రంగనాథుడు



నెల్లూరు(బృందావనం): పగల్‌పత్తు ఉత్సవాల్లో భాగంగా నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో స్వామివారు రాజమన్నార్ అవతారంలో శుక్రవారం దర్శనమిచ్చారు. ఉభయకర్తగా మొగిలి మధుసూదన్‌రావు వ్యవహరించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు వీరేపల్లి పద్మజ పర్యవేక్షించారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన


మేయర్‌కు వినతిపత్రమిస్తున్న నేతలు

నెల్లూరు(బారకాసు): కార్పొరేషన్‌లోని ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులకు అతి తక్కువ వేతనాలు అమలవుతున్నాయని.. స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలుగా పెంచివ్వాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్పొరేషన్ కార్యాలయ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నాను శుక్రవారం చేపట్టారు. అనంతరం మేయర్ స్రవంతికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు పెంచలనరసయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, డీవైఎఫ్ఐ నేతలు నరసింహ, లోకేష్, సునీల్, మనోజ్, భాగ్యమ్మ, కొండమ్మ, కామాక్షమ్మ, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి


సత్కారం అందుకున్న ఉపాధ్యాయులతో నేతలు

నెల్లూరు (టౌన్): తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని నగరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు నివాళులర్పించారు.

➡ నగరంలోని డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్‌ఐఓ శ్రీనివాసులు, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కొండయ్య, ఎన్నెస్సెస్ ప్రోగ్రామ్ అధికారులు కరుణకుమారి, ప్రసన్న, భారతి, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, వెంకట్రావు, శ్రీధర్, శివయ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

➡ నగరంలోని విద్యాశాఖ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని బీటీఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఏడీలు గ్లోరి, ప్రసన్నలక్ష్మి, బీటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

➡ మూలాపేటలోని బాలికోన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఎంఈఓలు తిరుపాల్, అబ్దుల్ హమీద్, ఆర్టీఏ అధ్యక్షుడు ఖాజారహంతులా, ప్రధాన కార్యదర్శి కిరణ్, హనీఫ్ పాల్గొన్నారు.

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని పూలే విగ్రహ సెంటర్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని బీసీ విద్యార్థి యువజన సంఘ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే దంపతుల విగ్రహాలకు నివాళులర్పించారు. సంఘ రాష్ట్ర కన్వీనర్ మురళీకృష్ణయాదవ్, నేతలు లీలామోహన్, సంజయ్, చంద్రశేఖర్, పెద్దిరాజుయాదవ్, విజయ, శివ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): మినీ బైపాస్‌లోని పూలే దంపతుల విగ్రహాలకు నివాళులర్పించారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కనకట్ల రఘురామ్, మాజీ ఎమ్మెల్యే సీవీ శేషారెడ్డి, దద్దోలు రమణయ్య, కృష్ణయ్య, సత్యం, విజయ రాఘవేంద్ర, సాయిగోపాల్, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

➡ సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్‌బీ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, ఐద్వా నగరాధ్యక్షురాలు సుబ్బమ్మ, సంపూర్ణమ్మ, రెహనాబేగం, వాణి తదితరులు పాల్గొన్నారు.


డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాలలో..


బీటీఏ ఆధ్వర్యంలో..


బీసీ యువజన సంఘ ఆధ్వర్యంలో..

నెల్లూరు(అర్బన్): మినీ బైపాస్‌లోని పూలే దంపతుల విగ్రహాలకు ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందారుపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఐద్వా ఆధ్వర్యంలో..


నివాళులర్పిస్తున్న బీసీ నేతలు


ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు


మాట్లాడుతున్న సూర్యతేజ

నెల్లూరు(బారకాసు): నగరంలోని సచివాలయాల్లో అన్ని విభాగాల కార్యదర్శులు సమన్వయంతో వ్యవహరించి, ప్రజలకు మెరుగైన సేవలందించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని కమిషనర్ సూర్యతేజ స్పష్టం చేశారు. స్థానిక 52 / 1, 2, ఇసుక డొంక, గోపురం వీధి సచివాలయాలను ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. టిడ్కో గృహాల్లో ప్రవేశాలు జరిపేలా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. వీటికి ప్రత్యేక సచివాలయాలను కేటాయించి అక్కడి ప్రజలకు అన్ని పౌరసేవలను పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సమస్యలు నెలకొన్నాయని తెలియడంతో సంబంధిత కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సదరు సచివాలయ శానిటరీ, ప్లానింగ్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసును జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం స్థానికంగా ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌ను తనిఖీ చేసి నీటి నాణ్యత, సరఫరాను పరిశీలించారు. సమీపంలో అనధికారికంగా నిర్మించిన రేకులషెడ్‌ను గమనించి తొలగించాల్సిందిగా టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.

మహిళలకు అండగా సఖి కేంద్రం



రికార్డులను పరిశీలిస్తున్న వాణి

నెల్లూరు(అర్బన్): లైంగిక దాడికి గురైన మహిళలు, 18 ఏళ్లలోపు బాలికలపై జరిగే వేధింపుల విషయంలో బాధితులకు అండగా ఉంటూ వారికి న్యాయం చేసేందుకు సఖి వన్‌స్టాప్ సెంటర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వాణి పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆవరణలో గల వన్‌స్టాప్ సఖి సెంటర్‌ను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. మహిళలు, బాలికలపై వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలుంటాయని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సఖి కేంద్ర ఏఓ షెహనాజ్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకూడదు


మాట్లాడుతున్న విజయన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్ఈ విజయన్ ఆదేశించారు. విద్యుత్ భవన్‌లోని స్కాడా కార్యాలయ భవనంలో నెల్లూరు టౌన్, రూరల్ డివిజన్ల అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, అధికారులు తనిఖీలు చేయాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వినియోగదారులకు అవగాహన కల్పించాలని కోరారు. సిబ్బందిపై ఫిర్యాదులు అధికంగా అందుతున్నాయని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, నెల్లూరు టౌన్, రూరల్ ఈఈలు శ్రీధర్, సోమశేఖర్‌రెడ్డి, డీఈఈలు అశోక్, సునీల్, కిరణ్, రాము, భానూనాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనండి

విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికపై నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పాల్గొనాలని ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్ఈ విజయన్ పేర్కొన్నారు. నగరంలోని విద్యుత్ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ నుంచి ఈ నెల 7, 8న, కర్నూలు నుంచి పదిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించనున్నారని చెప్పారు. ఆయా తేదీల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు.. మధ్యాహ్నం రెండు నుంచి 4.30 వరకు నిర్వహించనున్న వీడియో కాన్ఫరెన్స్‌కు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామని వివరించారు. కార్యక్రమానికి హాజరుకావాలనుకునే వారు జిల్లాలోని డివిజన్ కార్యాలయాల్లో ముందుగా రిజిస్టర్ చేసుకోవాలని కోరారు.

జెడ్పీ కార్యాలయంలో సంబరాలు


కేక్‌ను కట్ చేస్తున్న ఆనం అరుణమ్మ

నెల్లూరు (పొగతోట): నగరంలోని జెడ్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. జెడ్పీ సీఈఓ విద్యారమ, డిప్యూటీ సీఈఓ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్లకు ఇళ్ల స్థలాలివ్వాలని వినతి



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న నిరుపేద పాస్టర్లకు ఇంటి స్థలాలు, చర్చి నిర్మాణాలకు స్థలాలివ్వాలని ప్రజాసత్తా పాస్టర్స్ పవర్ వ్యవస్థాపక అధ్యక్షుడు పులగర శోభన్‌బాబు కోరారు. ఈ మేరకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. పాస్టర్ గాబ్రియెల్, బ్రదర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



నెల్లూరు (పొగతోట): నాలుగో తరగతి ఉద్యోగుల అసోసియేషన్ క్యాలెండర్లను జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ శుక్రవారం ఆవిష్కరించారు. జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఈఓ విద్యారమ, డిప్యూటీ సీఈఓ మోహన్‌రావు, నాలుగో తరగతి ఉద్యోగుల అసోసియేషన్ నేతలు భీమ్‌రెడ్డి, మాబాషా, మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత, హస్తకళా మేళా



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న చేనేత, హస్తకళా మేళా విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా కళాభారతి హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్స్ ఆర్టిసన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, సహాయ కార్యదర్శులు సత్యనారాయణ, కిశోర్ మాట్లాడారు. పోచంపల్లి, వరంగల్, మంగళగిరి, గద్వాల్, హైదరాబాద్, మధ్యప్రదేశ్, బెంగాల్, ఢిల్లీ, మీరట్, చేబ్రోలు తదితర ప్రాంతాలకు చెందిన చీరలు, బెడ్‌షీట్స్, డ్రస్ మెటీరియల్స్, టాప్స్ తదితరాలు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ నెల 12 వరకు రోజూ ఉదయం పది నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ప్రదర్శన ఉంటుందని చెప్పారు.

ల్యాబ్ టెక్నీషియన్లతో సమావేశం


మాట్లాడుతున్న సుజాత

నెల్లూరు(అర్బన్): జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల్లో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు రోగులకు రక్త పరీక్షలను పక్కాగా నిర్వహించాలని డీఎంహెచ్ఓ సుజాత సూచించారు. సంతపేటలోని వైద్యశాఖ కార్యాలయంలో ల్యాబ్ టెక్నీషియన్లతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎలాంటి లోపం లేకుండా నిబంధనల మేరకు పరీక్షలు చేయాలని సూచించారు. సమయపాలన పాటించాలని, ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని ఆదేశించారు. అనంతరం ఏడీఎంహెచ్ఓ ఖాదర్‌వలీ మాట్లాడారు. జిల్లాలో టీబీ, కుష్ఠు, హెచ్ఐవీ కేసులను నిర్మూలించేందుకు చేపట్టాల్సిన చర్యలను తెలియజేశారు. జిల్లా మలేరియాధికారి హుస్సేనమ్మ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఉమామహేశ్వరి, గణాంకాధికారి సహన, మలేరియా సహాయాధికారి నాగార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

యోగా గురువుకు పురస్కారం



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరుకు చెందిన యోగా గురువు డాక్టర్ స్వప్నకు రాష్ట్ర స్థాయి ఉత్తమ మహిళా గురువు పురస్కారం లభించింది. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని విజయవాడలో భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సినీ నటి రేణుకాదేశాయ్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిద్దాం



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): మాలలకు అన్యాయం చేయనున్న ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిద్దామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వాదనాల వెంకటరమణ పిలుపునిచ్చారు. నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. కలెక్టరేట్‌కు రానున్న రాష్ట్ర ప్రభుత్వ వన్‌మెన్ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు అర్జీలను అందజేయాలని కోరారు. మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు జగన్‌మోహన్, నెల్లూరు రూరల్ అధ్యక్షుడు వెంకటరమణయ్య, మహిళా నాయకురాలు జయప్రద, విద్యార్థి సంఘ నేతలు కొరపాటి గోపాల్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేదగిరి లక్ష్మీనృసింహుడి సేవలో..



నెల్లూరు సిటీ: నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి మాతృశ్రీ విశ్వశాంతి ఆశ్రమ పీఠాధిపతి విజయేశ్వరిదేవి, పలువురు విదేశీయులు శుక్రవారం విచ్చేశారు. స్వామి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. విదేశీ బృందానికి ఆలయ చరిత్రను ఈఓ గోపీ తెలియజేశారు. ఆశ్రమ డైరెక్టర్లు విజయ్ భరత్, విజయ్ గోకుల్, మేనేజర్ శేషయ్య, ప్రధానార్చకుడు భాస్కరాచార్యులు, అర్చకుడు కృష్ణమాచార్యులు, మురళీధరాచార్యులు, రాఘవాచార్యులు, అప్పలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు నిర్వాహకుడి అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): బెల్టు షాపులపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నెల్లూరు - 1 అధికారులు దాడులను కొనసాగిస్తున్నారు. వావిలేటిపాడులోని బెల్టు దుకాణంపై శుక్రవారం దాడులు జరిపి నిర్వాహకుడు సుభానీని అరెస్ట్ చేశారు. అతని నుంచి తొమ్మిది క్వార్టర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్సై ప్రభాకర్‌రావు, సిబ్బంది కృష్ణయ్య, రాజాజీ పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన సబ్ కలెక్టర్

నెల్లూరు(బారకాసు): కమిషనర్ సూర్యతేజను కార్పొరేషన్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

మైనార్టీ యువతకు ఉచిత శిక్షణ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): పారిశ్రామిక, ఉపాధి రంగాల్లో మైనార్టీ యువతకు ఉచిత శిక్షణను సీడాప్, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా నిర్వహించనున్నామని రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హైఫా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 ఏళ్లలోపు వయస్సు కలిగి.. పదో తరగతి, ఆపై చదివిన వారు అర్హులని చెప్పారు. శిక్షణ సమయంలో రవాణా, కెరీర్ కౌన్సెలింగ్, యూనిఫారం, వసతి, భోజనం, స్టడీ మెటీరియల్‌ను ఇవ్వనున్నామని తెలిపారు. అనంతరం ఎస్సెస్సీసీ ద్వారా సర్టిఫికెట్‌ను అందజేసి ఉద్యోగావకాశాలనూ కల్పించనున్నామని వెల్లడించారు.

ఆసక్తి గల ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, జైన, పార్శీ తదితర యువత తమ బయోడేటాతో పాటు విద్యార్హతలను తెలిపే సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు మూడు సెట్లను జత చేసి దర్గామిట్టలోని ఏపీ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. వివరాలకు 98499 01154, 90007 74858 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పేదలకు దుస్తుల పంపిణీ



నెల్లూరు సిటీ: నగరంలోని మెడికవర్ హాస్పిటల్ సమీపంలో నివాసం ఉంటున్న పేద కుటుంబాలకు దుస్తులను పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. సంస్థ వ్యవస్థాపకుడు కోగిలి రమేష్ రాజు, అధ్యక్షుడు వెంకటసూర్య, ఉపాధ్యక్షుడు సుధాకర్, సభ్యులు శ్రీకాంత్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరానికి విచ్చేసిన వన్‌మెన్ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రాను ఆర్ అండ్ బీ అతిథిగృహంలో సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.